మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

## కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి..

**జడ్చర్లలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**



కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**జడ్చర్ల,జనవరి 19 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో అంధత్వ నివారణకు ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వం వెలుగుల యజ్ఞానికి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. జడ్చర్ల పట్టణ పరిధిలోని కావేరమ్మపేటలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. కొంత మందికి ఆయనే స్వయానా డాక్టర్ కావడం చేత కంటి పరీక్షలు నిర్వహించి అనంతరం పలువురు మహిళలకు కళ్లద్దాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని కళ్ల సమస్యలు ఉండే ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలు అందరు ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ఇందుకోసం ప్రభుత్వం సిబ్బంది శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. కంటి వెలుగు రెండో విడత కింద 100 రోజులపాటు ఈ శిబిరాలను ఉదయం 9 గం.ల నుండి సాయంత్రం 4 గం.ల వరకు నిర్వహిస్తారని అన్నారు. అవసరమైన వారికి కళ్లద్దాలు, ఔషధాలు పంపిణీ చేస్తారని, అవసరమైన వారికి శస్త్రచికిత్స కూడా చేయిస్తారన్నారు. అనంతరం పట్టణ మున్సిపాలిటీ పరిధిలో 18,19వ వార్డులో హనుమాన్ టెంపుల్ నుండి ఎర్రసత్యం కాలనీ వరకు రూ. 42 లక్షలతో నూతన సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ లక్ష్మి రవిందర్, తహసిల్దార్ లక్ష్మినారాయణ, జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ కోడుగల్ యాదయ్య, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రఘుపతిరెడ్డి, అర్బన్ హెల్త్ సెంటర్ డా. శివకాంత్, కంటి వెలుగు టీం డాక్టర్లు డా. సునిల్, సుచరితబాయి, పట్టణ వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా పని చేస్తాం..

**రూ.1కోటి7లక్షల నిధులతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ..**



చుక్క లింగారెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే



రక్తదాన శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే చిట్టెం

**అమరచింత,జనవరి 19 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెలుదున్నామని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామోమర్ రెడ్డి అన్నారు. గురువారం అమరచింత మండల పరిధిలోని ఈర్లదిన్నె గ్రామంలో రూ.1కోటి7లక్షల నిధుల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజా నిర్వహించారు. అలాగే ఈర్లదిన్నె గ్రామానికి చెందిన ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు నిర్వాసితుల హక్కుల సాధన యోధుడు చుక్కా లింగా రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి రక్తదాన శిబిరాన్ని సందర్శించారు. జూరాల భూనిర్వాసితుల హక్కుల కోసం చుక్క లింగారెడ్డి అహర్నిశలు పని చేశారని ఆమన విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించిందని పనులను నాణ్యవంతంగా పనులు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం...

**రూ.1.50కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ**



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ రాములు

**వెల్దండ,జనవరి19,ప్రభాతవార్త:**అన్ని వర్గాల సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయమని ఎంపీ పోతుగంటి రాములు, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిలు అన్నారు. మండల పరిధిలోని అజిలాపూర్ గ్రామంలో గురువారం రూ.1.50కోట్లతో చేపట్టిన రైతు వేదిక, పల్లె ప్రకృతి వనం, డంపింగ్‌యార్డ్, వైకుంఠ దామం, మిషన్ భగీరథ ట్యాంకులు, సీసీ రోడ్డు నిర్మాణ పనులను జెడ్పీటీసీ విజితారెడ్డి, ఎంపీపీ విజయజైపాల్‌యాదవ్, గ్రామ సర్పంచ్ కాలే లక్ష్మమ్మ వెంకటేష్‌లతో కలిసి ఎంపీ పోతుగంటి రాములు, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ కారుణ జన్మడని, ఎవ్వరు ఊహించనటువంటి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. అభివృద్ధి నిరంతర ప్రక్రియ కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్‌రావు, ఎంపీడీఓ మోహన్‌లాల్, తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీఓ సునిత వైస్ ఎంపీపీ శాంతిగోపాల్‌నాయక్, ఎంపీటీసీ లక్ష్మమ్మ మల్లేష్, జంగయ్యయాదవ్, మాజీ ఎంపీపీ జయప్రకాష్,ఉప సర్పంచ్ సులోచన, సర్పంచ్ దార్లకుమార్, రేవతి రాజశేఖర్, కవిత సరేందర్, నాయకులు కరుణాకర్‌రెడ్డి, రామకృష్ణ, అలీ, ప్రభాకర్, ప్రసాద్, యాదగిరి, రమేష్‌గౌడ్, శేఖర్, జంగయ్య తదితరులు ఉన్నారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలి..

**రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి**



కంటి పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే

**వీపనగండ్ల,జనవరి 9 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జీవిస్తూ రక్తదానం, మరణిస్తూ నేత్ర ధానం చేయాలన్నారు.అనంతరం ఆయన కంటి పరీక్షలు చేయించుకున్నారు.పేదప్రజల కంటిచూపు పట్ల ప్రతిష్టాత్మకమైన తెలంగాణ ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని తీసుకురావడం అభినందనీయమన్నారు. కంటి చూపు సమస్యతో బాధపడుతున్న ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు. కంటి పరీక్షల కోసం ప్రజలు పెబ్బేరు, వనపర్తి కి పోయే పరిస్థితి లేకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ మన గ్రామంలోనే కంటి వెలుగు కార్యక్రమంలో ప్రతి ఒక్కరికి ఉచితంగా కంటి పరీక్షలు చేస్తున్నారన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడాలేని కంటి పరీక్షలు చేసే పథకం లేదని ప్రతి ఒక్కరు ఎలాంటి దృష్టిలోపం లేకుండా ఆరోగ్యంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కంటి వెలుగు పరీక్షకేంద్రాన్ని పరిశీలించి కంటివెలుగు బాదితులకు దగ్గరుండి పరిశీలన చేయించి వారికి కళ్లద్దాలు అందజేశారు. ఈ కార్యక్రమాంలో ఎంపీపీ కమలేశ్వర్ రావు, జడ్పీటీసీ మాధురి కిరణ్ గౌడ్, గోవర్ధనగిరి సర్పంచ్ చంద్రకళ సురేష్ రెడ్డి, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, సింగిల్‌విండో ఛైర్మెన్ రామన్‌గౌడ్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, రైతుబంధు మండల అధ్యక్షుడు కృష్ణయ్య, సర్పంచులు విజయ్‌కుమార్, రఘునాథ్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఎద్దుల సురేందర్ రెడ్డి, రామిరెడ్డి,ఎండి సర్దార్,వైద్య సిబ్బంది,ఆశవర్కర్లు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి..



కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్ రెడ్డి

**అడ్డాకుల,జనవరి 19 ప్రభాతవార్త:** అడ్డాకుల మండల కేంద్రంలో కంటి వెలుగు కార్యాక్రమాన్ని ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రంలో 18 ఏళ్లుపైబడిన అంధత్వ సమస్యలు గల వారందరికి పరీక్షలు నిర్వహిస్తూ అవసరమైన వారికి కళ్లద్దాలు ఆపరేషన్ చేస్తారని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమం 100రోజుల పాటు కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నాగార్జున రెడ్డి, జడ్పీటీసీ రాజశేఖర్ రెడ్డి, సర్పంచ్ మంజుల భీమన్న యాదవ్, మండల అధికారులు, మండల వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ అంధత్వ నివారణే.. కంటి వెలుగు లక్ష్యం..!





కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి, కలెక్టర్ షేక్‌యాస్మిన్ భాష

ప్రభుత్వం నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని అమలు చేస్తుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. గురువారం వనపర్తి పట్టణంలోని బాలభవన్, గోపాల్‌పేట మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ షేక్‌యాస్మిన్ భాషతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అమలు చేస్తుందని మంత్రి తెలిపారు. ప్రభుత్వం సంపూర్ణ అందత్వ నివారణకు కృషి చేస్తుందని ప్రతి ఒక్కరు ఇందుకు కృసి చేయాలని మంత్రి సూచించారు. గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించినట్లైతే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని పౌష్టికాహార లోపంతో దృష్టి సమస్యలు తలెత్తుతాయని అన్నారు. కంటి వెలుగు కార్యక్రమానికి వైద్య, ఆరోగ్య శాఖ, ప్రజా ప్రతినిధుల సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ షేక్‌యాస్మిన్ భాష

**దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం పథకాలు.. కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.**

**వనపర్తి ప్రతినిధి,జనవరి 19 ప్రభాతవార్త:** జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన 4లక్షల 52వేల మంది ఉన్నారని 255 గ్రామ పంచాయితీలలో 80 మున్సిపాలిటీ వార్డులలో కంటి పరీక్షలు నిర్వహించేందుకు 28 బృందాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం 100రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని, ప్రతిరోజు గ్రామీణ ప్రాంతాలలో 300,పట్టణ ప్రాంతాలలో 400 మందికి కంటి పరీక్షలు నిర్వహించాలని మంత్రి తెలిపారు, పంచాయితీరాజ్, మున్సిపాలిటీ, రెవెన్యూ, వైద్యశాఖల సమన్వయంతో 100% ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఒక టీమ్‌లో 15మంది సభ్యులు ఉంటారని, ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకునే విధంగా అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎం లు ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. శిబిరాలకు వచ్చే వారికి అవసరమైన తాగు నీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు. వారంలో 5రోజులు పని దినాలు ఉంటాయని శని, ఆదివారాల్లో ప్రత్యేక పండగలకు కంటి పరీక్షలు నిర్వహించబోమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జిల్లాలోని ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించిన అనంతరం రీడింగ్ అద్దాలను అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లాలో 24వేల537 రీడింగ్ అద్దాలను అందుబాటులో ఉంచామని, ప్రిస్క్రైబ్‌డ్ అద్దాలను వారం రోజుల్లో ఆశ, కార్యకర్తలచే వారి ఇంటి వద్దకే అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ షేక్‌యాస్మిన్ భాష మాట్లాడుతూ దృష్టిలోపంతో ఎవరు ఇబ్బందులు ఎదుర్కోవద్దని గుర్తించిన ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా కంటి వెలుగు కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఆమె తెలిపారు. రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం ద్వారా చూపు మందగించిన వారికి ఉచిత కంటి పరీక్షలె నిర్వహించి అద్దాలను అందించడం జరుగుతుందని ఆమె సూచించారు. వారి వివరాలను కంప్యూటర్ లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుత టెక్నలజీకి అనుగుణంగా అన్ని వసతులు కల్పిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎం లతో అవగాహన బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ బృందాల ద్వారా ఇంటింటికి వెళ్లి కంటి వెలుగు కార్యక్రమం అవగహన కల్పిస్తారని ఆమె సూచించారు. కంటి పరీక్షలు నిర్వహించిన వెంటనే రీడింగ్ అద్దాలను అందించడం జరుగుతుందని, ప్రిస్క్రిబ్ అద్దాలను వారం రోజుల్లో అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్, ఆర్డీవో పద్మావతి, మున్సిపల్ చైర్మెన్ గట్టుయాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, కౌన్సిలర్ సత్యం, డీఎంహెచ్ఓ రవిశంకర్, ప్రోగ్రామింగ్ అధికారి సాయినాథ్, జిల్లా అధికారులు, మెడికల్ ఆఫీసర్‌లు, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ఆశకార్యకర్తలకు తగు సూచనలు చేస్తున్న మంత్రి



పరీక్షలు చేయించుకునేందుకు వృద్దులతో మాట్లాడుతున్న మంత్రి

## ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకే కంటి వెలుగు..

**గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి**

**శిబిరానికి ప్రజల్ని తరలించే బాధ్యత ప్రతిఒక్కరూ తీసుకోవాలి:జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**గద్వాల టౌన్,జనవరి 19 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్రంలోని 24వ వార్డు బస్తీ దవాఖానలో కంటి వెలుగు కార్యక్రమం గురువారం ప్రారంభించడం జరిగింది. ముఖ్య అతిథులుగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డితో పాటు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పాల్గొని ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు 2వ విడత కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. చాలామంది పేదలు కంటి సమస్యలతో బాధపడుతున్నారని, అయితే ఆర్థిక స్థోమత లేని కంటి పరీక్షలు చేయించుకోలేక, కంటి అద్దాలు సమకూర్చుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ముందస్తు ఆలోచనతో పేద ప్రజలకు కంటి సమస్యలు తొలగించేందుకు దేశంలో ఎక్కడాలేని విధంగా కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు తమ అమూల్యమైన సమయం వెచ్చించి పేద ప్రజల ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించాలని కోరారు. సీఎం కెసిఆర్, వైద్యారోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు నేతృత్వంలో మొదటి విడత కంటి వెలుగు కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది.దాదాపుగా ఒకకోటి 50మందికి ఈ పరీక్షలను నిర్వహించడం జరిగింది. అదేవిధంగా రెండో విడత కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ వల్లూరుక్రాంతి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 25 టీంలు కంటి వెలుగు కార్యక్రమం కోసం పని చేస్తున్నాయని వెల్లడించారు. 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు చేయించడం జరుగుతుందని తెలిపారు. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను శిబిరానికి తరలించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. కంటి పరీక్షల అనంతరం మందులతో పాటు కంటి అద్దాలు ఇవ్వడ జరుగుతుందన్నారు. అవసరమైతే చికిత్సలు కూడా చేయడం జరుగుతుందని వెల్లడించారు. అనంతరం అర్హులకు కంటి అద్దాలు ముఖ్య అతిథుల చేతులమీదుగా అందజేయడం జరిగింది. కంటి వెలుగు కార్యక్రమం ఎమ్మెల్యేతో పాటు కలెక్టర్ స్వయంగా పరీక్షలు చేయించుకున్నారు. అంతకు ముందు అధికారులు పూలమాలలు, శాలువాలతో వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్, రాష్ట్ర వినియోగదారుల ఫోరం ఛైర్మన్ గట్టు తిమ్మప్ప, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు చెన్నయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ జంబు రామన్‌గౌడ్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ బాబర్, కౌన్సిలర్లు శ్రీను, మురళి, నాగిరెడ్డి,శ్రీనివాసులు,నరహరిగౌడ్, శ్రీమన్నారాయణ, మహేష్, కృష్ణ, దౌలు,నాగరాజు, ఆలయ కమిటి ఛైర్మన్ సతీష్, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడుగోవిందు,డిఎంహెచ్ఓ శశికళ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

## కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే అబ్రహాం..



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అబ్రహం



కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**అలంపూర్,జనవరి 19 ప్రభాతవార్త :** అలంపూర్ మున్సిపాలిటీలోని జడ్పీహెచ్ఎస్‌లో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డా.వి.ఎం.అబ్రహాం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కంటి సమస్యలు దూరంచేసే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండో దఫా కంటి వెలుగు కార్యక్రమం ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలన్నారు. ప్రజలకు ఎంతో మేలు చేసే కంటి వెలుగు రెండవ దఫా కార్యక్రమంలో అన్ని విభాగాల్లోని అధికారులు ఉత్సాహంగా పాల్గొనాలని, ఎక్కడా నిర్లక్ష్యం వహించకూడదని కోరారు. మొదటి విడత కంటి వెలుగు కార్యక్రమం 8 నెలలు జరిగిందని, రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం వంద వర్కింగ్ డేస్‌లలో పూర్తి చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఇందుకోసం కంటి వెలుగు కార్యక్రమంలో గతం కంటే టీమ్‌లు పెంచిందని తెలిపారు. ప్రజలం దరికి పరీక్షలు చేసి ఉచితంగా అద్దాలు పంపిణీ చేస్తారని అన్నారు. సీఎం కెసిఆర్ ఒకటికి రెండు సార్లు ఆలోచించి ఏ కార్యక్రమం అయినా రూపొందిస్తారని, ప్రజల కోణంలో ఆలోచిస్తారని తెలిపారు. అధికారులు పూర్తి బాధ్యతతో పనిచేయాలని కోరారు. రోజువారి వైద్య సేవలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేసుకోవాలని వైద్యాధికారులకు ఆయన తెలిపారు. వైద్యాధికారులు,వివిధ శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనోరమ, వైస్ ఛైర్మన్ శేఖర్‌రెడ్డి, నోడల్ అధికారి డా. దివ్య, పిఎసిఎస్ సుదర్శన్‌గౌడ్, టౌన్ అధ్యక్షుడు వెంకట్రామయ్యశెట్టి, కౌన్సిలర్లు షాకినబేగం, విజయలక్ష్మి, లక్ష్మిదేవమ్మ, పుష్పలత, ఇంతియాజ్, కో ఆప్షన్ మెంబర్లు అల్లబాకషు,నాగలక్ష్మమ్మ, బతుకయ్య, మాజీ ఆలయ ధర్మకర్త జితెందర్‌గౌడ్, ఎంఈఓ అశోక్, కమిషనర్ నిత్యానంద, దేవరాజు, మార్కెట్ యార్డు డైరెక్టర్ ఫయాజ్, ముక్తార్, జాను, సరయి, నాగరాజు, వలి, రాజేష్, శేఖర్, డ్రమ్స్ బాబు, రాముడు, ఇర్షద్, డా. ప్రసూనరాణి, కంకర వెంకటస్వామి, అధికారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు:ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



విలేఖరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**జడ్చర్ల,జనవరి 19 ప్రభాతవార్త :** జడ్చర్ల పట్టణ కేంద్రంలో ఉన్న నిరుపేదలకు అతి త్వరలో డబుల్ బెడ్‌రూం ఇళ్లను పంపిణీ చేయనున్నట్లు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గురువారం పట్టణంలోని కావేరమ్మపేటలో రెండో విడత కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను అతి త్వరలో అత్యంత నిరుపేదలను స్వయంగా నేను నాతోటి ప్రజా ప్రతినిధులు, అధికారులు గుర్తించి పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా తెలంగాణలో ముఖ్యమంత్రి ప్రవేశపెడుతున్న పథకాలను ఇతర రాష్ట్రాల ముఖ్యంత్రులు కూడా తమ రాష్ట్రంలో ఇలాంటి పథకాలను ప్రవేశపెట్టే ఆలోచనలో ఉన్నట్లు మొన్న జరిగిన ఖమ్మం సభలో వెల్లడించడం సంతోషించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలే చేరికలకు మూలం..

**నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి**



చేరుతున్న వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 19, ప్రభాతవార్త:**రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు రాష్ట్ర అభివృద్ధి పనులను చూసి ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పర్చుకునేందుకు కారెక్కుతున్నారని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం తిమ్మాజిపేట మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గులాభి కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంబడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేస్తుందని, పేదలను అభివృద్ధి పర్చాలనే లక్ష్యంతో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి కులాల వారిగా అభివృద్ధి పరుస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న మారుమూల ప్రాంతాలను సైతం అభివృద్ధి పర్చేందుకు ప్రత్యేక నిధులను ఏర్పాటు చేసి ఆ ప్రాంతాలను అభివృద్ధి పరుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తాండలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి గిరిజనుల అభివృద్దే లక్ష్యంగా నిధులను మంజూరు చేయడం విశేషమన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలోనే కాదు... భారతదేశంలో బీఆర్ఎస్ జెండా ఎగురవేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో మేమందరం పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## చౌదర్‌పల్లిలో ముగిసిన ఉర్సు ఉత్సవాలు ..



**దేవరకద్ర,జనవరి 19 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం చౌదర్‌పల్లిలో కొలువుదీరిన హజ్రత్ మదారుషా అసహాది దర్గా ఉర్సు వేడుకలు గురువారం ఘనంగా ముగిసాయి. చౌదర్‌పల్లిలోని ఈ దర్గా నుమతసామరస్యానికి ప్రతీక నిలిచింది. ప్రతి ఏడాది గ్రామ సమీపంలోని హజ్రత్‌మదారుషా అసహాది దర్గా ఉర్సు వేడుకలను గ్రామస్థులు కులమతాలకు అతీతంగా ఐక్యమత్యంగా నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ ఉర్సు వేడుకలను గ్రామస్థులు,నిర్వహకులు నిర్వహించారు. ధూలేశ్వర భక్తబృందం,గ్రామస్థులు,భక్తుల అధ్వర్యంలో ఈ ఉర్సు వేడుకలను నిర వ్రహిం చారు. హజ్రత్ మదారుషా అసహాది దర్గా ఉర్సు వేడుకల ముగింపుసందర్భంగా దర్గాలో ఖతం ఫాతెహా,ఖరాన్ సలాం,శ్రీవారి మహాప్రసాదం,భోజన కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే చౌదర్‌పల్లి,హాజిలాపూర్ గ్రామాల భక్తులచేత ప్రత్యేక భజన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంతో ఉర్సు ఉత్సవాలు ముగిసాయి. ఈ సందర్భంగా సాహెబ్ సమాదిని రకరకాలపూల తో సర్వాంగ సుందరంగా అలంకరించారు. మొక్కుబడి గల భక్తులు దర్గా పై పూల చాదర్‌లు కప్పి తమ మొక్కులు తీర్చుకొన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అధికసంఖ్యలో హాజరయ్యారు.

## హక్కులపై విస్తృతంగా ప్రచారం చేయాలి..



**జల్లాఘణపురం,జనవరి 19 ప్రభాతవార్త:** కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం వనపర్తి జిల్లా అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన కోరిగెల గోపాల్ ముదిరాజ్ ను వనపర్తి లోకల్ టైమ్స్ వినియోగదారుల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులుగా ఎంపిక చేస్త తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం.రవికుమార్ చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రవి కుమార్ మాట్లాడుతూ వినియోగదారుల హక్కుల చట్టాలపై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని అన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలకు సేవ చేస్తూ ప్రటలకు చట్టాలపై అవగాహన కల్పించాలని అన్నారు. ముఖ్యంగా ప్రతి మనిషి ఉదయం నుండి రాత్రి వరకు వినియోగదారుడు ఎక్కువ శాతం తన జీవితాన్ని కొనసాగిస్తున్నారని గుర్తు చేశారు. వినియోగదారుడిగా తనకున్న హక్కులను తెలుసుకోవడంలో శ్రద్ధ వహించాలని సూచించారు. వినియోగదారుల హక్కులను ప్రజలలో చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత వహించాలని అన్నారు. తనపై ఎంతో నమ్మకంతో సీఆర్‌పీఎఫ్ఐ వనపర్తి జిల్లా అధ్యక్షులుగా నియమించినందుకు నేషనల్ సెక్రటరీ సీఎస్ రావు, వైస్ ప్రెసిడెంట్ బి.అరుణ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం.రవికుమార్ కమిటీ సభ్యులకు జిల్లా అధ్యక్షులు గోపాల్ ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో వనపర్తి జిల్లా కమిటీ సభ్యులు పూర్తిస్థాయిలో వినియోగదారులకు అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ సెక్రటరీ సీఎస్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## డా.ఎన్.శ్రీనివాస్‌కు కెప్టెన్‌గా పదోన్నతి..



**వనపర్తి టౌన్,జనవరి 19 ప్రభాతవార్త:** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్రిన్సిపల్, ఎన్‌సీసీ అధికారిగా పని చేస్తున్న డా.ఎన్.శ్రీనివాస్‌కు లెఫ్టెనెంట్ కెప్టెన్‌గా పదోన్నతి లభించింది. 8వ బెటాలియన్ కమాండింగ్ అధికారి కల్నల్ జి.బి.ఎం.కె.రావు చేతుల మీదుగా కెప్టెన్ పదవి అలంకరణ కార్యక్రమం జరిగింది. ఎన్‌సీసీ కెడెట్లు, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ కారయక్రమంలో కల్నల్ జి.బి.ఎం.కె.రావు మాట్లాడుతూ దేశ సేవకు దేశ యువతను ఉత్తమ మానవ వనరులుగే తీర్చిదిద్ది దేశ సేవకు అంకితమయ్యేలా ఎన్సీ తయారు చేస్తుందని విద్య సంస్థలలో ఎన్‌సీసీని నడిపించడంలో ఎన్‌సీసీ అధికారుల పాత్ర కీలకమైనదని వారి అర్హతానుసారం పదోన్నతి దక్కడం ముందుముందు ఎన్‌సీసీ ని మరింత పటిష్టంగా పని చేయాలని ఆకాంక్షించారు. అనంతరం కల్నల్ జి.బి.ఎం.కెరావు వనపర్తిలోని వివిధ ఎన్‌సీసీ పరీక్ష కేంద్రాలను సందర్శించి ఎన్‌సీసీ కెడెట్లతో ప్రేరణ కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రమేష్, రామా ఓబులేసు, యాదగిరి గౌడ్, దాంసింగ్, ఉమ, రాఘవేంద్ర, రవి కుమార్, వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## అంధత్వ నిర్మూలనకే కంటి వెలుగు కార్యక్రమం..



**మూసపేట,జనవరి 19 ప్రభాతవార్త :** మండల పరిధిలోని జానంపేట కొమిరెడ్డిపల్లి గ్రామాల్లో తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం గురువారం జడ్పీటిసి ఇంద్రయ్యసాగర్ స్థానిక అధికారులు,నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీటిసి ఇంద్రయ్యసాగర్ మాట్లాడుతూ అంధత్వ రహిత తెలంగాణ కోసం తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమం కంటి వెలుగు అని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి గుపని కళావతి కొండయ్య, తహసిల్దార్ మంజుల, ఎంపిడిఓ స్వరూప, మండల వైద్య అధికారిణి షబానాబేగం, ఎంపిఓ సరోజ, ఎస్సై నరేష్, మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనరసింహయాదవ్, సర్పంచ్‌లు శ్రీనివాసులు, సాయిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ బండ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపిటిసి ఆంజనేయులు, ఉప సర్పంచ్‌లు అనిల్‌రెడ్డి, రఘుపతి, మాజీ ఎంపిపి బగ్గి కృష్ణయ్య, కొండయ్య, మల్లయ్య, వివిధ శాఖల అధికారులు, నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు దేశానికి ఆదర్శం..

### కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే



**కెటిదొడ్డి,జనవరి 19 ప్రభాతవార్త :** మండల పరిధిలోని నందిన్నె గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం ప్రతి ఒక్కరికి ఎంతో ఉపయోగమని అందరు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిలు సూచించారు. మండలంలోని నందిన్నె గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు పరిశీలించారు. కార్యక్రమంలో కన్స్యూమర్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, గ్రంథాలయ చైర్మన్ జంబురామన్‌గౌడ్, జడ్పీ సీఈఓ విజయనాయక్, జిల్లా రైతుబంధు అధ్యక్షుడు చెన్నయ్య, ఎంపిపి మనోహరమ్మ, జడ్పీటిసి రాజశేఖర్, వైస్ ఎంపిపి రామకృష్ణనాయుడు, ఎంపిడిఓ మహ్మద్ అజార్ మొహిద్దిన్, స్థానిక ఎంపిటిసి గీత, సర్పంచ్ చిన్నభీమరాయుడు, నాయకులు మిల్లు ఈరన్న, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంధత్వ రహిత రాష్ట్రంగా తెలంగాణ....

**కల్వకుర్తి, జనవరి 19, ప్రభాతవార్త:** అంధత్వ రహిత రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసేందుకు సీఎం కేసీఆర్ బృహత్తరమైన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు.



రాష్ట్రంలో ఏ ఒక్కరు కంటి చూపు సమస్యతో బాధపడకూడదనే ఉద్దేశ్యంతో సీఎం కేసిఆర్ అన్ని ముందస్తు ప్రణాళికలతో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. కల్వకుర్తి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్‌బాలాజీసింగ్, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, వెల్దండ జెడ్పీటీసీ ధ్యాప విజితారెడ్డిలు ముఖ్య అతిథులుగా హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంధత్వ రహిత తెలంగాణ ప్రభుత్వమే లక్ష్యంగా రాష్ట్రప్రభుత్వం కంటివెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని కంటి వెలుగు పథకం కోసం ప్రభుత్వం రూ.250కోట్లు వెచ్చిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో కల్వకుర్తి పట్టణ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమంలో అపశృతి

**నాగర్‌కర్నూల్‌ప్రతినిధి,జనవరి19, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కంటి వెలుగు కార్యక్రమంలో అపశృతి చోటు చేసుకుంది. నాగర్‌కర్నూల్ మండలం దేశీ ఇటిక్యాలలో కంటి వెలుగు పరీక్షలు చేసుకుంటూ గుండెపోటుతో మొగులాల్ అనే వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ప్రభుత్వం కంటి వెలుగు పరీక్షలు కార్యక్రమాన్ని చేపట్టగా కంటి పరీక్షలు చేసుకునేందుకు మొగులాల్ కంటి పరీక్షల కేంద్రం దగ్గరికి వచ్చాడు. కంటి పరీక్షల కేంద్రం నిర్వహిస్తుండగా ఒక్కసారిగా చాతినొప్పితో బాధపడుతూ విలవిలాడుతుండగా వైద్యులు ప్రథమ చికిత్స నిర్వహించి నాగర్‌కర్నూల్ జిల్లా ఆసుపత్రికి అంబులెన్స్‌లో తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కుటుంబ సభ్యులు మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకెళ్లారు.

# ప్రభుత్వం చేపడుతున్న పథకాల్లో ఇదోమంచి పథకం:ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

### రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రజలు సద్వినియోగం చేసుకుని లబ్ది పొందాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



కంటి వెలుగు శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం



కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**రాజాపూర్,జనవరి 19 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న పథకాల్లో ఇదో మంచి పథకమని, ఎంతో మంది కంటి సమస్యలకు ఉచితంగా పరిష్కారం లభిస్తోంది. పెద్దవాళ్లకు కళ్లద్దాలు లభిస్తాయని జడ్చర్ల ఎమ్మెల్యే డా.సి. లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. గురువారం రాజాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాలు చేపట్టే కొన్ని రకాల పథకాలు ప్రజలకు బాగా మేలు చేస్తాయని, వాటిలో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న కంటి వెలుగు పథకం ఒకటన్నారు. మన ఇళ్లల్లో చాలా మంది పెద్దవాళ్లు...తమకు ఒటి సమస్యలు ఉన్నా, చూపు తగ్గినా ఈ విషయం బయటకు చెప్పరు. డాక్టర్ దగ్గరకు వెళ్తే డబ్బు ఖర్చవుతుందని రాజీ పడిపోతారు. అలాంటి వాళ్లకు ఈ కంటి వెలుగు పథకం ఉచితంగా కళ్లద్దాలు ఇస్తోంది. ఉచితంగా కళ్ల సమస్యల్ని పరిష్కరిస్తోందన్నారు. తద్వారా తెలంగాణలో కోట్ల మందికి ఉచితంగా కంటి పరీక్షలు జరుపుతారని అవసరమైన వారికి ఉచితంగా కళ్లద్దాలు, మందులు ఇస్తారని ప్రభుత్వం మొదటి విడతను 2018 లో పూర్తి చేసిందని చెప్పారు. రెండో విడత కంటి వెలుగును చక్కగా నిర్వహించేందుకు వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలకు ట్రైనింగ్ ఇచ్చారని పంచాయతీలు, రైతు వేదికలు, కమ్యూనిటీ భవనాల్ని కంటి వెలుగు శిబిరాల కోసం వాడుకోవాలన్నారు. రోజు ఉదయం 9 గం.ల నుండి సాయంత్రం 4 గం.ల వరకు, సోమవారం నుండి శుక్రవారం వరకు కంటి వెలుగు శిబిరాలు పని చేస్తాయన్నారు. ప్రజలు ఈ సమయంలో శిబిరాలకు వెళ్లి కంటి పరీక్షలు చేయించుకోవచ్చన్నారు. ఆ తర్వాత ఉచితంగా మందులు అవసరమైతే ఉచితంగా కళ్లద్దాలు పొందవచ్చన్నారు.

కంప్యూటర్ ద్వారా పరీక్షించి సాధారణ కంటి సమస్యలు ఉన్నవారికి తక్షణమే రీడింగ్ గ్లాసులతో కళ్లద్దాలు ఇస్తారు. అదే దూరదృష్టి ఇతర కంటి సమస్యలు ఉంటే బార్‌కోడ్ విధానం ద్వారా పది రోజుల్లో కళ్లద్దాలను ఆశా, ఆరోగ్య కార్యకర్తలు ఇళ్లకు వచ్చి ఇస్తారు. ఎవరికైనా కంటి ఆపరేషన్లు చేయాల్సి వస్తే ఆ వివరాల్ని ఉన్నతాధికారులకు పంపిస్తారని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. అనంతరం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కంటి వెలుగు ప్రారంభ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు,యువకులు పాల్గొన్నారు.

# నాగసానిపల్లిలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం..



గామస్తులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం



కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంబిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

**శ్రీరంగాపురం,జనవరి 19 ప్రభాతవార్త:** అవాయిడేబుల్ బ్లైడ్‌నెస్ ఫ్రీ తెలంగాణ (సంపూర్ణ అందత్వ నిర్మూలన) దిశగా పని చేసేందుకు కంటి వెలుగు పేరుతో రెండవ దశ రాష్ట్రంలోని మొత్తం జనాభా కవర్ చేయడం ద్వారా సార్వత్రిక కంటి పరీక్షలను చేపట్టాలని కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా మండల పరిధిలోని నాగసానిపల్లి గ్రామంలో గురువారం రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ గాయిత్రి పృథ్వీరాజ్, జడ్పీటీసీ రాజేంద్రప్రసాద్ యాదవ్, స్థానిక సర్పంచ్ ఆంజనేయులు నాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని ఆరోగ్యమైన తెలంగాణ దిశగా కేసీఆర్ ప్రభుత్వం ప్రతినిత్యం పేదల కోసం దృఢ సంకల్పంతో రాష్ట్రంలోని ప్రతి మనిషికి కంటి పరీక్షలు జరిగే విధంగా ఈ పథకాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు. సర్పంచ్ ఆంజనేయులు మాట్లాడుతూ కేసీఆర్ అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని వివిధ రాష్టాట ముఖ్యమంత్రులు చూసి ప్రభుత్వానికి అభినందనలు తెలపడం జరిగిందని ఇలాంటి పథకాలు అన్ని రాష్ట్రాలో అమలు చేస్తే బాగుంటుందని అన్నారు. మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు గౌడ్ నాయక్ మాట్లాడుతూ ప్రజలు అందరు కూడా ఈ పథకాన్ని వినియోగించుకోవాలని ఇలాంటి పథకాలను ప్రవేశపెట్టి నిర్వహిస్తున్న ముఖ్యంత్రి కేసీఆర్, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి మండల ప్రజలందరి తరుపున కృతజ్ఞతలు తెలిపారు. వైస్ ఎంపీపీ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని పౌరులందరికి కంటి పరీక్షలు దృష్టి పరీక్షలను నిర్వహించి కళ్లద్దాలను ఉచితంగా అందించాలని సాధారణ కంటి జబ్బులకు మందులు అందించి తీవ్రమైన వ్యాధుల నివారణకై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ ఆరిఫ్. పీహెచ్‌సీ డాక్టర్ రాముడు, వైద్య సిబ్బంది, తహసిల్దార్ అబ్రహం లింకన్, ఎంపీడీఓ ప్రసన్న కుమారి, ఎంపీఓ రాజు, ఉపసర్పంచ్ సుజాత రాజు, బీఆర్ఎస్ నాయకులు జానంపేట పర్వతాలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపిపి రాజారెడ్డి



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

**మల్దకల్, జనవరి 19 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని రైతువేదిక భవనంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని మల్దకల్ ఎంపిపి వై.రాజారెడ్డి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అంధత్వ రహిత తెలంగాణ కోసం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని చేపట్టిందని ఎంపిపి రాజారెడ్డి అన్నారు. 18 ఏళ్ల పైబడిన వారందరికి పరీక్షలు చేస్తారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కంటి వెలుగు గ్రామంలో ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అధికారులకు వైద్యాధికారులకు గ్రామ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జడ్పీటిసి వై. ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపిపి పెద్దవీరన్న, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్ యాకోబు, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటన్న, స్పెషల్ ఆఫీసర్ వెంకట్‌రెడ్డి, తహసిల్దార్ హరికృష్ణ, ఎంపిడిఓ కృష్ణయ్య, డా. స్వరూపరాణి, బిఆర్ఎస్ నాయకులు నరెందర్, మధు, పరశురాముడు, కో ఆప్షన్ మెంబర్ హైదర్‌సాబ్, ఉప్పరి ఎంపిటిసి గోపాల్‌రెడ్డి, తూము కృష్ణారెడ్డి, ఉపసర్పంచ్ సికినా, మల్దకల్ పంచాయతీ కార్యదర్శి మాబి పద్మారెడ్డి, చంద్రశేఖర్ రావు, గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి..

### మార్కెట్ కమిటి చైర్మన్ గంగనమోని కురుమయ్య



కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటి చైర్మన్

**బిజినేపల్లి,జనవరి 19 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు శిబిరాలను ప్రజలు కంటి పరీక్షలు చేయించుకుని సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటి చైర్మన్ గంగనమోని కురుమయ్య కోరారు. మండలలోని పాలెంలో గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కంటి పరీక్షల శిబిరాన్ని ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ గోవిందు లావణ్య నాగరాజులతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రజలు ప్రతి ఒక్కరు విధిగా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సీఎం కెసిఆర్ కంటి సమస్యలు ఉన్న పేద ప్రజలు ఆసుపత్రి బిల్లులు చెల్లించలేక కంటి సమస్యలతో బాధపడుతున్నారని గుర్తించి రెండో విడత కూడా ఉచితంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారని అన్నారు. కంటి సమస్యలు ఉన్నవారిని గుర్తించి శస్త్ర చికిత్సలు, మందులు, కళ్లద్దాలు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ కృష్ణయ్య, స్పెషల్ ఆఫీసర్ రమాదేవి, డాక్టర్లు, ఎఎన్ఎంలు, ఉపసర్పంచ్ చిక్కొంద్ర రాములు, పంచాయతీ కార్యదర్శి చిన్న బీరయ్య, వార్డు మెంబర్లు, అంగన్‌వాడి, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి: పరిగి ఎమ్మెల్యే



కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**మహ్మదాబాద్,జనవరి 19 ప్రభాతవార్త :** మండల పరిధిలో గురువారం పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డి కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని మహ్మదాబాద్, చిన్నాయపల్లి గ్రామ పంచాయతీలలో ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియగం చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలను అన్ని విధాలుగా ఆదుకోవాలనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. వార్డులలో ఉన్నప్రతిఒక్కరు ఆసుపత్రి దగ్గరికి వెళ్లి కంటి పరీక్షలు చేయించుకుని వైద్యుల సలహా మేరకు ఉచిత అద్దాలను సైతం పొందాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో జడ్పీటిసి మాచారం శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి మాధవి రాజ్‌కుమార్‌రెడ్డి, తహసిల్దార్ ఆంజనేయులు, రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ గిరిధర్‌రెడ్డి, సర్పంచ్ పార్వతమ్మ రాజేశ్వర్, వైద్యాధికారులు, ప్రోగ్రాం ఆఫీసర్ జరీనాభాను, క్యాంపు మెడికల్ ఆఫీసర్ దిలీప్‌కుమార్, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



కంటి వెలుగు శిబిరంలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్



కలెక్టర్ వల్లూరు క్రాంతిను సన్మానిస్తున్న ఎమ్మెల్యే సతీమణి

**ధరూర్,జనవరి 19 ప్రభాతవార్త :** మండల పరిధిలోని బూరెడ్డిపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత కంటి వైద్య శిబిరాలు ప్రారంభించడం జరిగింది. అందులో భాగంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డితో పాటు కలెక్టర్ వల్లూరు క్రాంతి గ్రామాల్లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమం శిబిరాలను సందర్శించారు. అక్కడ ఏర్పాట్లపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్‌ను ఎమ్మెల్యే సతీమణి, సర్పంచ్ బండ్ల జ్యోతి శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్‌గౌడ్, ఎంపిపి నజీమున్నిసాబేగం, జడ్పీటిసి పద్మ వెంకటేశ్వర్‌రెడ్డి, వైస్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, డిఎంహెచ్ఓ శశికళ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సింగిల్ విండో డైరెక్టర్లు, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్‌ఫేర్‌కు ఎంపికైన విద్యార్థులు..



**గండీడ్,జనవరి 19 ప్రభాతవార్త :** గండీడ్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డి సిఫారసుతో మధ్యప్రదేశ్‌లోని భూపాల్‌లో జరిగే సైన్స్ ఫేర్‌కు విద్యార్థులు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను గురువరం సైన్స్ ఫేర్‌కు పంపించారు. కార్యక్రమంలో జడ్పీటిసి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిడిఓ ఉపేందర్‌రెడ్డి,రామచంద్రారెడ్డి, గ్రామ సర్పంచ్ చంద్రకళ నరేష్, ఎంపిటిసి బాలయ్య, ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లాభాల బాటలో వనపర్తి ఆర్టీసీ డిపో..

### ఉద్యోగులను అభినందించిన డిపో మేనేజర్ పమేశ్వరి

**వనపర్తి టౌన్,జనవరి 19 ప్రభాతవార్త:** లాభాల బాటలో వనపర్తి ఆర్టీసీ డిపో ముందుందని డిపో మేనేజర్ పరమేశ్వరి తెలిపారు. డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్ లు, సెక్యూరిటీ సిబ్బంది కృషి వల్ల ఉమ్మడి జిల్లాలోనే వనపర్తి ఆర్టీసీ డిపో 12జనవరి 2022 నుండి 18 జనవరి 2023 వరకు రూ.29,52,291 లతో ఆదాయంతో ముందుందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ తమ సిబ్బందిని అభినందిస్తూ ఇదే స్ఫూర్తితో తమ విధులు నిర్వహిస్తూ డిపోకు మరింత ఆదాయం సమకూర్చి రాష్ట్రంలోనే ఉత్తమ డిపోగా పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. నష్టాల బాట నుండి అత్యధిక ఆదాయ వనరుగా మార్చిన డిపో నేడు చరిత్రలో నిలవనుందని ఆమె ఆనందం వ్యక్తం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 19, ప్రభాతవార్త:** అన కర్మకండ కార్యనికి వస్తూ నాగర్‌కర్నూల్ జిల్లాలోని మండల పరిధిలోని గగ్గలపల్లి గ్రామ శివారులో చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందిన సంఘటన చోటు చేసుకుంది.ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నల్గొండ జిల్లా దేవరకొండలో నివాసం ఉంటున్న డిండి మండలం బొల్లొనపల్లి గ్రామా నికి చెందిన రావుల రమేష్ (31) నెల రోజుల క్రితం మృతి చెందిన సొంత అన్న దినకార్య కోసం తన ద్విచక్ర వాహనంపై వనపర్తికి వెళ్తుండగా ఈ సంఘటన చోటు చేసుకుంది. ఎదురుగా వస్తున్న బొలెరో వాహనం టీఎస్ 32బి 2667అనే నెంబరు గల ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో రమేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహన్ని నాగర్‌కర్నూల్ జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సంఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు పేర్కొన్నారు.

## వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా వీ108ఎ గవర్నర్‌కు ఘన సన్మానం

**కల్వకుర్తి, జనవరి 19, ప్రభాతవార్త:** వాసవీక్లబ్ నూతన గవర్నర్‌గా 2023కు ఎన్నికై మొదటి సారి కల్వకుర్తిలోని లయన్స్‌క్లబ్ కల్వకుర్తి అధ్యక్షులు, వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ కలిమి చెర్ల రమేష్ స్వగృహానికి గురువారం గవర్నర్ మెడిశెట్టి రామకృష్ణ విచ్చేశారు. ఈ సందర్భంగా కలిమిచెర్ల రమేష్ గవర్నర్ మెడిశెట్టి రామకృష్ణను శాలువాలతో సత్కరించి పెన్ను బహుమతిగా అందించారు. వీ108లో సామాజిక సేవా కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టాలని కలిమిచెర్ల రమేష్ గవర్నర్ రామకృష్ణను కోరారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ కార్యదర్శి శ్రీధర్, జోన్ చైర్మన్ కృష్ణమోహన్, జిల్లా ప్రొగ్రామ్ అఫీసర్ కలిమిచెర్ల స్రవంతి తదితరులు ఉన్నారు.



## జోగులాంబ వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం



అలంపూర్ బ్రహ్మోత్సవాలకు కర్నూలు జిల్లా కలెక్టర్ ఎస్పీలను ఆహ్వానిస్తున్న దృశ్యం

**అలంపూర్, జనవరి 19 ప్రభాతవార్త:** అష్టాదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన అలంపూర్ జోగులాంబ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ గురువారం కలెక్టర్ కోటేశ్వర్‌రావు, ఎస్పీ సిద్ధార్థ కౌశల్, ఎంపి సంజీవ కుమార్, ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డిని కలిశారు. ఈ మేరకు జోగులాంబ ఆలయ ఈఓ పురెందర్‌కుమార్, ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ ముఖ్య అర్చకులు ఆనంద్‌శర్మలు కలిసి దేవస్థానం బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను, ప్రసాదాలను, శేష వస్త్రాలను అందజేశారు. ఈనెల 22 నుండి 26వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయని 26వ తేదీ వసంత పంచమి సందర్భంగా జోగులాంబ అమ్మవారి నిజరూప దర్శనం ఉంటుందని, జోగులాంబ అమ్మవారిని దర్శించుకోవాలని కోరుతూ ఆహ్వాన పత్రికలు అందజేసి వారికి పిలుపునిచ్చారు.

## స్కార్పియో వాహనాన్ని ప్రారంభించిన జడ్పీటిసి



**అలంపూర్, జనవరి 19 ప్రభాతవార్త:** అలంపూర్ చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వడ్డేపల్లి జడ్పీటిసి కాశపోగు రాజు నూతన కారు (స్కార్పియో) వాహనాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జడ్పీటిసి, ఎమ్మెల్యేకు శాలువా, పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో మాజీ ఆర్‌డిసి ఛైర్మన్ సీతారాంరెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, ఎంపిటిసి లతరెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు రంగు సుమలత, డా. గోవంద్, మాజీ ఆలయ ధర్మకర్త వెంకటేష్, బీచుపల్లి, వీరేష్, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పుట్టపల్లిలో ఉచిత పశువైద్య శిబిరం



**దేవరకద్ర, జనవరి 19 ప్రభాతవార్త:** పుట్టపల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశువులకు ఇంజక్షన్‌లతో పాటు మందులు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో పశు సంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డా. రషీద్, డా. జిషాన్‌అలీ, గ్రామ సర్పంచ్ శ్రీనివాసరావు, వెటర్నరీ అసిస్టెంట్లు రమేష్, రఘు, నౌసియా, రాఘవేంద్రగౌడ్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## యోగి వేమన ఉత్సవాలు అధికారికంగా జరపాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

**వనపర్తి టౌన్, జనవరి 19 ప్రభాతవార్త:** సమాజంలో రుగ్మతలను చీల్చి చెండాడిన సంఘసంస్కర్త కవి మహాయోగి వేమన జయంతి ఉత్సవాలను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా జరపాలని సీపీఐ వనపర్తి పట్టణ కార్యదర్శి జె. రమేష్, ఏఐఎస్‌ఎఫ్ డివిజన్ కార్యదర్శి గోకం వంశీ, జిల్లా కార్యవర్గ సభ్యురాలు కళావతమ్మ డిమాండ్ చేశారు. గురువారం వనపర్తి సీపీఐ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఆయన పద్యాలలో సమాజ హితం ఉందని అన్నారు. అలతి పదాల పద్యాలలో అనంత అర్థం ఉందని, పాతుకు పోయిన దురాచారాలు, మూఢనమ్మకాలు, మోసాలు, లోపాలు, తప్పులను ఎత్తిచూపారని అన్నారు. నీతి జ్ఞానం, హేతువదం ఉందన్నారు. ఆయన పద్యాలు నేటి తరానికి అవసరమన్నారు. 300ఏళ్ల క్రితం ఆయన పద్యాల సారు ఈ కాలానికి వర్తిస్తుందని అన్నారు. వేమన పద్యాలు తెలియని తెలుగు ప్రజలు లేరని అన్నారు. ఆయనను స్మరించుకోవడం పాలకుల, ప్రజల కర్తవ్యమన్నారు. గుంటూరు లో పుట్టిన ఆయన సమాధి సత్యసాయి జిల్లా కటారుపల్లిలో ఉందన్నారు. కర్ణాటక రాష్ట్రం చాలా ఏళ్లుగా వేమ నుత్సవాలను నిర్వహిస్తుండగా గత డిసెంబర్ 30న ఆంధ్రప్రదేశ్ లో అధికారికంగా జరిపేందుకు ఉత్తర్వులు ఇచ్చారన్నారు. గురువారం ఉత్సవాలను జరిపారని తెలంగాణ జరగకపోవడం విచారకమన్నారు. ఆంగ్ల ప్రభువు బ్రౌన్ దొరప్రాధాన్యం గుర్తించిన మనం వెనకబడే ఉండడం దరదృష్టకరమన్నారు.

## రూ.5లక్షల ఎల్‌ఓసీ అందజేసిన మంత్రి



**వనపర్తి ప్రతినిధి, జనవరి 19 ప్రభాతవార్త:** జల్లాఘణపురం మండలం వెంకటంపల్లి గ్రామానికి చెందిన క్రిష్టయ్య చికిత్స నిమిత్తం రూ. 2.5లక్షలు, గోపాల్‌పేట మండలం పొలికెపాడు గ్రామానికి చెందిన నీలమ్మ చికిత్స నిమిత్తం రూ. 2.5లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్‌ఓసీ లు వనపర్తి ఎమ్మెల్యే కార్యాలయంలో లబ్దిదారులకు మంత్రి నిరంజన్ రెడ్డి అందజేశారు.

## కాంగ్రెస్ నాయకుల అరెస్ట్

**వెల్దండ, జనవరి 19, ప్రభాతవార్త:** రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో తలపెట్టిన జిల్లా కలెక్టర్ ముట్టడి నేపథ్యంలో తరలివెళ్తారనే నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులను వారి వారి నివాసాల వద్ద మోతిలాల్‌నాయక్, తక్కళ్లపల్లి శేఖర్‌లతో పాటు మరికొందరు అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో నిరుద్యోగంతో సతమతమవుతున్న యువత స్వరాష్ట్రం కోసం అహర్నిశలు శ్రమించి ఉద్యమించి సాధించిన స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ నిరుద్యోగులను అణగదొక్కుతున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు పర్వత్‌రెడ్డి, వెంకటయ్య గౌడ్, శ్రీనివాస్‌యాదవ్, ఎర్ర శ్రీను, గోపాల్‌నాయక్, తదితరులు ఉన్నారు.



# కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శం

◆ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

**అమరచింత, జనవరి 19 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు పథకం దేశానికేదిక్సూచిగా నిలిచిందని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం అమరచింత, ఆత్మకూరు మండలంలోని ఖానాపురం, అమరచింత మండల పరిధిలోని సింగంపేట గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కంటి వెలుగు కార్యక్రమం 100రోజుల పాటు కొన సాగుతుందని ఉచిత నేత్ర వైద్యశిబిరం ఉదయం 9గంటల నుండి 4గంటల వరకు ప్రజలకు వైద్యాధికారులు అందుబాటులో ఉంటారని, ఉచి తంగా మందులు, కళ్లద్దాలు పంపిణీ చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాల సర్పంచులు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంటి వెలుగు పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

◆మున్సిపల్ ఛైర్మన్ గట్టుయాదవ్



కంటి పరీక్షలు చేయించుకుంటున్న మున్సిపల్ ఛైర్మన్ గట్టుయాదవ్

**వనపర్తి టౌన్, జనవరి 19 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కంటి వెలుగు పథకాన్ని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశానుసారం 6వ వార్డు మెట్టుపల్లి లో కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కౌన్సిలర్ కంచెరవి, ఆర్పీలు, ఆశ వర్కర్లకు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ ఛైర్మెన్ గట్టుయాదవ్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ విజయ్ సింహారెడ్డి, డా. సాయినాథ్ రెడ్డి, మున్సిపల్ డీఈ సత్యనారాయణ, వార్డు ఇన్చార్జీ శ్రీనివాసులు, నాయకులురంగం ఆంజనేయులు, గోకం బాలరాజు, బి. సచ్చిన్, జనార్ధన్‌స్వామి, శేఖర్ ఉన్నారు.

## కంటి వెలుగుతో అంధత్వ నివారణ ప్రభుత్వ లక్ష్యం



కంటి పరీక్షలు చేయించుకుంటున్న ఎస్ఐ వెంకటేష్ గౌడ్

**ఖిల్లాఘణపురం, జనవరి19 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కోతులకుంట తాండా గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం ఎంపీపీ కృష్ణ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగుతో తెలంగాణ రాష్ట్రంలో అందత్వ నివారణ ధ్యేయంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. తెలంగాణ ప్రజలు కంటి సమస్యలతో బాధపడవద్దని కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కంటి వెలుగు కేంద్రాల్లో ఆధార్‌కార్డు సహాయంతో పేరు నమోదు చేసుకోని కంటి పరీక్షలు ఉచితంగా చేయించుకోవాలని సూచించారు. కంటి లోపల ఎలాంటి సమస్యలు ఆధునిక మిషనరీ సహాయంతో గుర్తిస్తారని అన్నారు. దృష్టిలోపం ఉన్న వారికి ఉచితంగాకళ్లద్దాలతో పాటు మందులు ఇవ్వడం జరుగుతుందని గుర్తు చేశారు. రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరు విజయ వంతం చేయాలని అన్నారు. పౌష్టికాహారం తీసుకోవడంతో కంటి సమస్యలను దూరం చేసుకోవచ్చని అన్నారు. తెలంగాణలోని ప్రతి ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోని కంటి సమస్యలను దూరం చేసుకోవాలని అన్నారు. సర్వేంద్రియానం నయనం ప్రధానం అనే నినాదంతో సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టితో కంటి వెలుగు పథకాన్ని ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కొండలరావు, జడ్పీటీసీ సామ్యా నాయక్, సర్పంచులు శ్రీను నాయక్, రాజు నాయక్, వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ బాలీశ్వర్ రెడ్డి, మండల టీఆర్‌ఎస్‌పార్టీ అధ్యక్షుడు రాళ్లకృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి పురేందర్‌రెడ్డి, తహసిల్దార్ భానుప్రకాష్, ఎంపీడీఓ విజయ్ కుమార్, ఎస్ఐ వెంకటేష్ గౌడ్, ఎంపీఓ రాజు, వైద్యాధజకారులు ప్రవీణ్ కుమార్, శరత్ కంటి వెలుగు వైద్యులు రామచంద్రారెడ్డి, ఆయేష్, నజ్జీనీమ్, మండల కోఆప్షన్ నెంబర్ కరీం పాషా, వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలి

◆బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి



మాట్లాడుతున్న జిల్లా బిజెపి అధ్యక్షుడు రామచంద్రారెడ్డి

**గద్వాల టౌన్, జనవరి 19 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి నెట్టెంపాడు, గట్టు, తుమ్మిళ్ల లిఫ్ట్ ఇరిగేషన్‌లు వెంటనే పూర్తి చేయాలి బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ నెట్టెంపాడు విషయానికొస్తే 99,100 ప్యాకేజీలు పెండింగ్‌లో ఉన్నాయని, 103,104,105, ప్యాకేజీ 90 శాతం పూర్తయ్యాయని, అది కూడా గత ప్రభుత్వం చేసిందన్నారు. టిఆర్‌ఎస్ ప్రభుత్వం తొమ్మిదేళ్లయినా పూర్తి చేయనేలేదన్నారు. ఇప్పటివరకు 22 టిఎంసిలు 2 లక్షలకు పైగా నీరు పారాలన్నారు. కాని లక్ష ఎకరాలకు కూడా నీరు పారడం లేదన్నారు. ఇప్పటివరకు కెనాల్‌లో 7,8 టీఎంసిలు నీళ్లు పారుతున్నాయని వెంటనే వచ్చే మూడు నెలలుబడ్జెట్ పెట్టి పెండింగ్ పనులు పూర్తి చేయాలని లేనిపక్షంలో భారత ఉద్యమం తప్పదన్నారు. దీంతోపాటు 2013లో మా నాయకురాలు డికె అరుణమ్మ గట్టు ఎత్తిపోతల పథకం డిజైన్ చేశారో ఆ డిజైన్ మార్చి బిఆర్‌ఎస్ ప్రభుత్వం తొమ్మిదేళ్లలో ఇప్పటికి మూడుసార్లు డిజైన్ చేసిన చివరికి మా నాయకురాలు డికె అరుణ ఇచ్చిన డిజైన్ ఓకే అవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్, ఎక్బోటే, పట్టణ అధ్యక్షుడు బండల వెంకటరాములు, జిల్లా అధికార ప్రతినిధి రాజగోపాల్, జిల్లా చేనేత సెల్ కన్వీనర్ రామకృష్ణ, మండల అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు పేపర్ నరసింహ, బలరంగా తదితరులు ఉన్నారు.

## సీజనల్ వ్యాధులపై రాజ్‌మొబైల్ వెల్ఫేర్ అవగాహన

**ఇటిక్యాల, జనవరి19 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొండేరు గ్రామంలో గల రాజు మొబైల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు, సీజనల్ వ్యాధులు, పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అందుకు తమకు సహాయ సహకారాలు అందించాలని కోరుతూ గురువారం సభ్యులు భారసా పార్టీ అలంపూర్ నియోజకవర్గ మాజీ ఇంచార్జి మంద శ్రీనాథ్‌ను మండల పరిధిలోని కొండేరు గ్రామంలో ఆయన నివాసంలో సభ్యులు శ్రవణ్‌కుమార్, లక్ష్మిలు కలివారు. ఈ సందర్భంగా రాజు మొబైల్ వెల్ఫేర్ సొసైటీ కార్యక్రమం విషయమై వారికి వివరిస్తూ బాల్య వివాహాలపై, పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు వంటివి, వచ్చే సమస్యలపై అవగాహన కల్పిస్తున్నామని వారి దృష్టికి తీసుకుపోయారు. గ్రామంలో చేపడుతున్న బాల్య వివాహాలు, సీజనల్ వ్యాధులు, పరిశుభ్రత వంటి అంశాలపై వారికి వివరించామని పూర్తిగా ఈ విషయాలపై సహాయ సహకారాలు అందిస్తామని మంద శ్రీనాథ్ ముందుకు వచ్చారని సభ్యులు వివరించారు. అంతేకాక గ్రామంలో జరిగే బాల్య వివాహాలపై గ్రామంలో చైతన్యం కల్పించాలని తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని మంద శ్రీనాథ్ తమకు వివరించారని సభ్యులు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో గ్రామంలో చేపట్టాలని వారిని ప్రోత్సహిస్తూ, అభినందిస్తూ వారికి వార్త పత్రిక క్యాలెండర్‌ను బహుమానంగా ఇవ్వడం జరిగింది.

## నాసిరకమైన పరికరాలు.. నాణ్యతలేని కళ్లద్దాలు



కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభిస్తున్న దృశ్యం

**నవాబ్‌పేట, జనవరి 19 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు పథకం, టిఆర్‌ఎస్ ప్రభుత్వానికి ప్రచార సాధనంగా ఉపయోగించుకుంటున్నారని భారతీయ జనతా పార్టీ నవాబ్‌పేట జనరల్ సెక్రెటరీ కె. రామకృష్ణ, మండల అధ్యక్షులు ఆంజనేయులు అన్నారు. వారు మాట్లాడుతూ నాసిరకమైన పరికరాలు, నాణ్యత లేని కళ్లద్దాలు ఇస్తూ పేదల కంటిచూపు పోగొట్టేలా చేస్తున్నారన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద మొత్తం మామ, అల్లుళ్ల ఫ్లెక్సీలతో నింపేశారన్నారు. ప్రజలు కట్టే పన్నులను ఇలా దుర్వినియోగం చేయడం తగదని అన్నారు. అదేవిధంగా కొల్లూరు గ్రామంలో ఘనంగా కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్ర మంలో మండల ప్రజాప్రతినిధులు, జడ్పీటిసి రవిందర్‌రెడ్డి, ఎంపిపి అనంతయ్య, సింగిల్‌విండో ఛైర్మన్ మాడెమోని నర్సింలు, మార్కెట్ ఛైర్మన్ మేడె లక్ష్మయ్య, గిడ్డంగుల డైరెక్టర్ చెన్నయ్య, మార్కెట్ వైస్ ఛైర్మన్ విస్లావత్ చంద్రనాయక్, ఎంపిడిఓ శ్రీలత, తహసిల్దార్ రాజేందర్‌రెడ్డి, ఎస్సై పురుషోత్తం, జందర్ మొగిలిరెడ్డి, డా. విజయలక్ష్మి, జడ్పీహెచ్‌ఎస్ ప్రధాన ఉపాధ్యాయులుజగదీష్‌కుమార్, కొల్లూరు గ్రామ సర్పంచ్ సౌజన్య రాఘవేందర్, ఎస్ఎంసి ఛైర్మన్, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ అమరవీరురాలు వాల్మీకి ముద్దబిడ్డ కావలి సువర్ణ 13వ వర్ధంతి



**వనపర్తి టౌన్, జనవరి 19 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో తెలంగాణ వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో గురువారం ఓ ప్రైవేటు కార్యాలయంలో తెలంగాణ కొరకు అమరవీరురాలు కావలి సువర్ణ స్మరిస్తూ ఆమె చిత్రపటానికి ఘనంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. తెలంగాణ వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు, వనపర్తి జిల్లా యువ నాయకులు ఎల్లపు నరేష్ నాయుడు మాట్లాడుతూ ఉమ్మడి మహ బూబ్‌నగర్‌లో ప్రాణాన్ని లెక్క చేయకుండా తెలంగాణ కోసం కొత్తకోట మండలం మీరాసిపల్లి గ్రామానికి చెందిన విద్యావంతురాలు కావలి సువర్ణ ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆత్మార్పణ చేసుకుందని గుర్తు చేశారు. మా వాల్మీకి బోయలకు ఎస్టీ జాబితా దక్కాలంటే తెలంగాణ రాష్ట్రం వస్తేనే మాకు న్యాయం జరుగుతుందని అందుకోసం తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో తెలంగాణ కోసం ఉమ్మడి పామూరులో నలుగురు అమరులైనా మా వాల్మీకి బిడ్డలు మీరాసుపల్లి కావలి సువర్ణ, అచ్చంపేట శివనాగులు, బోయ మల్లేష్, బోయ చెన్నయ్య, వీరు లకు జోహార్ జోహార్ నివాళి అర్పించారు. ఇప్పటికైనా మా వాల్మీకులను గుర్తించి 1956 ముందు మేము ఎస్టీలుగా ఉన్నాము మేము కొత్తగా గొంతెమ్మ కోర్కెలు అడగడం లేదని కేసీఆర్ ఇచ్చిన మాటలను బడ్జెట్ సమావేశాల్లో అసెంబ్లీలో తీర్మానం చేశామని చాలాసార్లు మాట ఇవ్వడం జరిగిందని కేసీఆర్ వెంటనే మాజీ ఐఏఎస్ ఆఫీసర్ డా. చెల్లప్ప కమిటీ ఆధారంగానే వాల్మీకి బోయలను ఎస్టీలుగా ప్రత్యేక అసెంబ్లీ ఏర్పాటు చేసి ఎస్టీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి కేంద్రానికి పంపాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఉందె కోటి అంజి, శంకర్, అరవింద్ నాయుడు, మండ్ల విజయ్ నాయుడు, నరేష్ నాయుడు, వాల్మీకి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయు యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ



**వీపనగండ్ల, జనవరి 19 ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలో సీఐటీయు యూనియన్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయు యూనియన్ నాయకులు మాట్లాడుతూ సీఐటీయు అన్ని రంగాల్లో ముందుండి పని చేస్తున్న కార్మికుల హక్కుల కోసం పని చేస్తుందని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమన్వయ సమితి అధ్యక్షులు ఎత్తం కృష్ణయ్య, సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల ఆశన్న, మిషన్ భగీరథ జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల రాముడు, రామన్ గౌడ్, హమాలి నాయకులుకృష్ణ, రాజు, పర్వతాలు, పాల్గొన్నారు.

## డీఎమ్ఆర్ఎమ్ ప్రభుత్వ ఆసుపత్రికి కంప్యూటర్, జిరాక్స్ మిషన్ వితరణ



కంప్యూటర్, జిరాక్స్ మిషన్‌లు అందిస్తున్న దృశ్యం

**అమరచింత, జనవరి19 ప్రభాతవార్త:** అమరచింత మున్సిపల్ కేంద్రంలోని డీఎమ్ ఆర్ఎమ్ ప్రభుత్వం ఆసుపత్రికి తెలంగాణ రాష్ట్ర మాజీ అడ్వకేట్ జనరల్ దేశాయ్ ప్రకాష్ రెడ్డి తన సొంత ఖర్చుతో ప్రభుత్వ ఆసుపత్రికి కంప్యూటర్, జిరాక్స్ మిషన్‌ను ఆసుపత్రి డా. వసంతకు దేశాయ్ ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా సభ్యులు శ్యాం, శివ ప్రభుత్వ ఆసుపత్రికి అందజేశారు. ఆసుపత్రికి మౌలిక వసతులు కల్పిస్తున్న దేశాయ్ ప్రకాష్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషన్ రాజు, కళ్యాణ్, ఆశవర్కర్లు, ఏఎన్ఎమ్ లు పాల్గొన్నారు.

## నామకరణ మహోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ ఛైర్మన్



**గద్వాల టౌన్, జనవరి 19 ప్రభాతవార్త:** పట్టణంలోని ఎస్‌వి ఈవెంట్ హాల్‌లో జరిగిన జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య తమ్ముడు కుమార్తె నామకరణ మహోత్సవం కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ టి. శ్రీను, నాగరాజు, జడ్పీటిసి రాజశేఖర్, వైస్ ఎంపిపి రామకృష్ణ నాయుడు, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు కోటేష్, రంజిత్, మనోహర్ పాల్గొన్నారు.

## పేరూర్‌లో కంటి వెలుగు ప్రారంభం



**దేవరకద్ర, జనవరి 19 ప్రభాతవార్త :** ఉమ్మడి దేవరకద్ర మండలంలోని పేరూర్‌లో గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని జడ్పీటిసి అన్నపూర్ణ శ్రీకాంత్, ఎంపిపి రమా శ్రీకాంత్ యాదవ్, వైస్ ఎంపిపి తుమ్మల సుజాత శేఖర్‌రెడ్డి, తహసిల్దార్ శివ రాజ్‌లతో పాటు నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

## పేదలకు దుప్పట్లు పంపిణీ



**కొత్తకోట, జనవరి 19 ప్రభాతవార్త:** పట్టణంలోని పేద వృద్ధులకు మాజీ జడ్పీటీసీ విశ్వేశ్వరం జన్మదినం సందర్భంగా గురువారం రోషిని ట్రస్టు ఆధ్వర్యంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ సుకేశిని దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన జన్మదినం సందర్భంగా మాజీ వార్డు సభ్యుడు సుభాష్ రూ. 2వేలు కిడ్నీ వ్యాధిగ్రస్తులైన ఎండి బాబా, ఆర్. పి. లావణ్య లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్‌పర్సన్ జయమ్మ, మున్సిపల్ కౌన్సిలర్ కొండారెడ్డి, రాములు యాదవ్, రామ్మోహన్ రెడ్డి, తిరుపతయ్య, మాజీ జడ్పీటీసీ పీజే బాబు, కోఆప్షన్ సభ్యులు వహీద్, వసీం, బీఆర్‌ఎస్ నేతలు మజీద్ ఖాన్, లాలు తాహేర్, చాంద్‌పాష పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



**అమరచింత, జనవరి 19 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాఘవ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురు వారం ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలోని బాలికల పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఎస్ఎఫ్ఐ బృందం పరిశీలించారు. పాఠశాలలో మరుగుదొడ్లు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పాఠశాలలో పరిశుభ్రత పాటిం చడం లేదని వారు తెలిపారు. మధ్యాహ్న భోజన వేళలో పందులు పాఠశాల ఆవరణలోకి వస్తున్నాయని తక్షణమే పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు భాను, నాగరాజు, ప్రణయ్ పాల్గొన్నారు.

## బావర్చి రెస్టారెంట్‌ను ప్రారంబించిన ఎమ్మెల్యే

**అడ్డాకుల, జనవరి 19 ప్రభాతవార్త:** అడ్డాకుల మండల కేంద్రంలోని ఏపీజీవీబీ బ్యాంకు పక్కన రవీందర్ రెడ్డి కాంప్లెక్స్‌లో ఎస్‌వీ బావర్చి రెస్టారెంట్ ను దేవరకద్ర ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఆయనతో పాటు మండల ఎంపీపీ నాగార్జునరెడ్డి, జడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్ రెడ్డి, మండల, గ్రామ బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు ప్రపంచంలోనే అద్భుత పథకం



**వెల్దండ, జనవరి 19, ప్రభాతవార్త:** అంధత్వాన్ని రూపుమాపడమే కంటి వెలుగు లక్ష్యమని సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో అద్భుతమైన పథకాలను ప్రవేశ పెట్టారని, ఈ పథకం ప్రపంచంలో ఎక్కడ లేదని, ప్రపంచంలోనే అద్భుతమైన పథకం కంటి వెలుగు అని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని రైతు వేదిక భవన్‌లో గురువారం కంటి వెలుగు పథకాన్ని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ ధ్యాప విజితారెడ్డి, ఎంపీపీ విజయ జైపాల్‌నాయక్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, వైద్యాధికారి స్వరూప రాణితో కలిసి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ రిబ్బన్ కట్ చేసి కంటి వెలుగును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంధత్వ రహిత తెలంగాణ ప్రభుత్వమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని కంటి వెలుగు పథకం కోసం ప్రభుత్వం రూ. 250కోట్లు వెచ్చిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సంజీవ్‌కుమార్‌యాదవ్, భాస్కర్‌రావు, ఎంపీడీఓ మోహన్‌లాల్, తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీఓ సునిత వైస్ ఎంపీపీ శాంతిగోపాల్‌నాయక్, మాజీ ఎంపీపీ జయప్రకాష్, సర్పంచ్ దార్లకుమార్, రామకృష్ణ, అలీ,ప్రభాకర్, ప్రసాద్, యాదగిరి, పంచాయతీ కార్యదర్శి గిరి, క్యాంప్ మెడికల్ అధికారి రమణాకుమార్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## అంధత్వాన్ని నిర్మూలిద్దాం: ఎంపీపీ మేఘారెడ్డి

● కంటి వెలుగు కేంద్రాన్ని పరిశీలించిన జడ్పీ ఛైర్మన్ లోక్‌నాథ్ రెడ్డి



కంటి వెలుగు వైద్య శిబిరాన్ని సందర్శించిన ఎంపీపీ మేఘారెడ్డి

**పెద్దమందడి,జనవరి 19 ప్రభాతవార్త:** రాష్ట్రంలో అంధత్వాన్ని నిర్మూలించేందుకు సీఎం కేసీఆర్ కంటి వెలుగు పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగిందని ఎంపీపీ మేఘారెడ్డి అన్నారు. గురువారం పెద్దమందడి మండలం వీరాయిపల్లి, వెల్టూరు గ్రామాల్లో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ మేఘారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలందరికి కంటి పరీక్షలు ఉచితంగా అద్దాలు, మెడిసెన్స్ అందజేయడం జరుగుతుందని అన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజతకు వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా అనేక సంక్షేమ పథకాల్లో భాగంగా కంటి వెలుగు పథకం ఒకటని, ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోని సంపూర్ణ అందత్వ నిర్మూలన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని అన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రఘుపతి రెడ్డి, తహసల్దార్ సంధ్య, ఎస్ఐ హరిప్రసాద్, ఎంపీడీఓ అఫ్జలుద్దీన్, సర్పంచ్ కోట్ల శ్రీనివాస్, డా.ఇస్మాయిల్, డా.మంజుల, వైద్య సిబ్బంది ఓం ప్రకాష్, తారాదేవి, ఏఎన్ఎం లు తదితరులు ఉన్నారు.

**కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి: జడ్పీ ఛైర్మన్ లోక్‌నాథ్ రెడ్డి**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని వెల్టూరు గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు పరీక్ష కేంద్రాన్ని జడ్పీ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి పరిశీలించారు. ఈ స్దర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు కేంద్రం దగ్గరికి వచ్చిన ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. అదే విధంగా గ్రామంలో ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు చేసేంతవరకు వైద్య శిబిరం కొనసాగుతుందని, ప్రజలు ఓపికతో వచ్చి పరీక్షలు చేయించుకొని వైద్య సిబ్బందికి సహకరించాలని అన్నారు.

## శంకరం సముద్రం 19వ ప్యాకేజీ లిఫ్టు మోటార్ ప్రారంభం

**కొత్తకోట,జనవరి 19 ప్రభాతవార్త:** కానాయపల్లి శంకరం సముద్రం 19వ ప్యాకేజీ లిఫ్టు మోటార్‌ను జడ్పీవైస్ చైర్మెన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక లు గురువారం ప్రారంభించారు. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి నిధులు రూ.9లక్షలతో ఈ లిఫ్టును ఏర్పాటు చేసుకొని కుడి కాల్వ కింద ఆయకట్టు కు సాగు చేసుకున్న పంటలకు నీటిని అందిస్తున్న వారు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ప్రతి ఎకరాలకు సాగు చేసుకోవాలనే ఉద్దేశంతో ఈ మోటార్లను బిగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీపాదు, తహసీల్దార్ బాల్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ప్రశాంత్, శ్రీనుజీ, కోటేశ్వర్ రెడ్డి, రంజిత్ రెడ్డి, బుచ్చిరెడ్డి, రమేష్, నవీన్, బాలస్వామి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## బీసీ స్టడీ సర్కిల్ గ్రూప్-2 ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**వనపర్తి టౌన్,జనవరి 19 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వెనకబడిన తరగతుల ఉద్యోగ నైపుణ్య అభివృద్ధి శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో బీసీ స్టడీ సర్కిల్ జోగులాంబ గద్వాల లో గ్రూప్-2 ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్న జోగులాంబ గద్వాల బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ టి.ప్రవీణ్ ఒక ప్రకటనలో తెలిపారు. జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లాలకు చెందిన డిగ్రీ ఉత్తీర్ణులైన బీసీ, ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ అభ్యర్థులుబీసీ స్టడీ సర్కిల్ వెబ్ సైట్ టీఎస్‌బీసీస్టడీసర్కిల్, సీజీజీ. గవర్నమెంట్.ఇన్ ద్వారా నేడు సాయంత్రం 5గంటలలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల నుండి 100మంది విద్యార్థులను ఎంపిక చేసి ఈనెల 23వ తేదీన తరగతులు ప్రారంభించనున్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల అర్హతలు దరఖాస్తు చేసుకొనే అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం రూ.లక్షలు మించరాదు. దరఖాస్తు చేసుకొనే అభ్యర్థుల యొక్క ఎస్ఎస్‌సీ, ఇంటర్, డిగ్రీ లేటెస్ట్ ఇన్‌కమ్, ఆధార్ కార్డు, ఫోటోలను అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఇంతకు ముందు బీసీ స్టడీ సర్కిల్ లో శిక్షణ పొందిన అభ్యర్థులు అర్హులు కాదు. మరిన్ని వివరాలకు 08546-293022, 9908560268 లేదా టీటీఎస్ బిల్డింగ్, పాత్ ఎల్ఐసీ ఆఫీసు, మొదటి రైల్వే గేట్ దగ్గర గద్వాల టౌన్, జోగులాంబ గద్వాల జిల్లాలో ఆఫీసులో సంప్రదించాలని తెలిపారు.

## దేవస్థానాల దగ్గర ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను వెంటనే రద్దు చేయాలి

**అచ్చంపేట,జనవరి19 ప్రభాతవార్త:** దేవాదాయ అటవిశాఖమంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అచ్చంపేట పర్యటపైన యువసేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సింకరు శివాజీ మాట్లాడుతూ హిందూ భక్తుత దగ్గర అక్రమంగా డబ్బులు దోచుకునేందుకు ముందుకు వచ్చిన ఫారెస్టు శాఖ తీరుపై భారీ స్థాయిలో ఉద్యమం చేస్తామని స్పష్టం చేశారు. గట్టిగా ప్రశ్నిస్తే చెక్ పోస్టులను మూసివేయడం తిరిగి ప్రారంభించడం బాగా అలవాటైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రోజుల మంత్రి పర్యటనలో భాగంగా ఉమామహేశ్వరం, మద్దిమడుగు దేవాలయాలకు వెళ్లే రహదారులలో ఏర్పాటు చేసిన ఫారెస్టు చెక్ పోస్టులపై చర్చించి వెంటనే చెక్ పోస్టులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సమాచార హక్కు చట్టం ద్వారా మద్దిమడుగు దేవాలయం రహదారిలో ఏర్పాటుచేసిన చెక్‌పోస్టు వద్ద 2022 సెప్టెంబర్ 11వతేదీ వరకు 11,58,410 రూపాయలు వసూలు చేశారని ఫారెస్టు అధికారి తెలిపినట్లు సింకారు శివాజీ తెలిపారు. ఉమామహేశ్వరం దేవాలయానికి వెళ్లే రహదారిలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టు దగ్గర దాదాపు 28లక్షల నుండి 32 లక్షల వరకు భక్తుల వద్ద వసూలు చేసి ఉంటారని తెలిపారు. హిందూ భక్తుల దగ్గర వసూలు చేసిన ప్రతి ఒక్కపైసా దేవాలయంలో ఉన్న హుండీలో పడే వరకు పోరాటం చేస్తూనే ఉంటామని, భక్తులు తమతో కలిసి రావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.చెక్ పోస్టుల అంతంశివసేన పంతం ఇదే మా రేపటి నినాదమని అన్నారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి స్పందించకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా చెక్ పోస్టుల ఎత్తివేత గురించి దేవాదాయ, అటవిశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేస్తామని తెలిపారు.

## అచ్చంపేట నియోజకవర్గంలో బిఆర్ఎస్ (టిఆర్ఎస్) పార్టీకి భారీషాక్

**అచ్చంపేట,జనవరి 19 ప్రభాతవార్త:** అమ్రాబాద్ మండలం వటువర్లపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ (టిఆర్ఎస్)కి చెందిన80 మంది యువకులు ఆ పార్టీకి రాజీనామా చేసి గురువారం కాంగ్రెస్ పార్టీలోకి డా. వంశీకృష్ణ, మాజీ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు సమక్షంలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలోకి చేరిన యువకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ టిఆర్ఎస్ అచ్చంపేట నియోజకవర్గంలో దళితబంధు పేరుతో మాలాంటి చాలామంది యువకులను పార్టీలోకి చేర్చుకుని మీకు దళిత బంధు ఇస్తాము, కార్పోరేషన్ లోన్లు కూడా ఇస్తామని చెప్పి ఆశచూపి మమ్ములను మోసం చేయడం జరిగిందన్నారు. ఇన్ని రోజులు టిఆర్ఎస్ పార్టీలో ఉన్న మాకు ఎటువంటి గుర్తింపు గాని, న్యాయం కాని, అభివృద్ధి కాని జరగలేదన్నారు. ఇంతవరకు ఉన్న ముందు వరుసలో ఉన్నటువంటి పెద్దనాయకులు మాత్రమే అన్ని విధాలుగా లబ్ది పొందుతూ మమ్ములను పార్టీ అవసరాలకు ఉపయోగించుకుంటున్నారన్నారు. అందువల్ల ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేయడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో అచ్చంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ డా. వంశీకృష్ణ గెలుపే లక్ష్యంగా నిరంతరం కష్టపడి పనిచేస్తూ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రజలను చైతన్యం చేస్తూ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేస్తామని హామీ ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో హుస్సేన్,చంద్రమౌళి, ఈదయ్య, మత్రు, వెంకటేష్, నిచల్,శ్రీను నాయక్, వారితో పాటు 80మంది యువకులు పార్టీలో చేరారు.

## నేషనల్ స్థాయికి ఎంపికైన నందినిని అభినందించిన ఎమ్మెల్యే

**గండీడ్,జనవరి 19 ప్రభాతవార్త:** గండీడ్ మండలం రుసుంపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్‌గౌడ్ కుమార్తె నందిని వాలీబాల్ అండర్ 16 విభాగంలో నేషనల్ స్థాయికి అర్హత సాధించడంతో పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డి నందినిని అభినందించి, శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీటిసి శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు రాజ్‌కుమార్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, మహ్మదాబాద్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బిక్షపతి, కుల్కచర్ల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

# దళిత జీవిత బాంధవుడు అంబేద్కర్

● ఎంపీ పోతుగంటి రాములు, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి
● అంబేద్కర్ విగ్రహాన్ని ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



అంబేద్కర్ విగ్రహాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**వెల్దండ, జనవరి 19, ప్రభాతవార్త:** నవభారత రాజ్యాంగ నిర్మాత, దళిత జీవిత బాంధవుడు, సమిష్టి సాధనతో సాధించుకున్న స్వాతంత్ర్య భారతదేశాన్ని సరైన సుపరిపాలన జరుపుకునే దేశంగా రూపొందించడానికి తన జీవితాన్ని దార పోసిన బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్ అని ఎంపీ పోతుగంటి రాములు, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిలు అన్నారు. వెల్దండ మండలం లింగారెడ్డిపల్లి గ్రామ పంచాయతీల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని సర్పంచ్ చంద్రమ్మతో ఎంపీ పోతుగంటి రాములు, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, జాతీయ ఓబీసీ కమీషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ డాక్టర్ భీంరావ్ రాంజీ అంబేద్కర్ ఒక ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత్త, సంఘ సంస్కర్త, స్వతంత్ర్య భారత దేశానికి రాజ్యాంగం ద్వారా దిశ, నిర్దేశం చేసిన రాజ్యాంగ శిల్పి, గొప్ప మేధావి అని కొనియాడారు. అణగారిన వర్గాలకు, అంటరాని తనానికి, కుల వ్యవస్థ నిర్మూలన కోసం కృషి చేసిన వ్యక్తి అని, సమాజంలో ఉన్న ప్రతి వ్యక్తి తన హక్కుల సాధన కోసం పోరాడే అవకాశం కల్పించిన మహాత్ముడని పేర్కొన్నారు. ఆశయాలు ఆచరణలో పెడితే మానవుడే మహనీయుడవుతాడు అని బలంగా నమ్మి నేడు దేశ వ్యాప్తంగా నీరాజనాలు అందుకుంటున్న మరుపులేని మహనీయుడు అంబేద క్ర్ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, బీఎస్పీ ఇన్‌చార్జి శ్రీనివాస్‌యాదవ్, సోమయ్య, పెద్దయ్యయాదవ్, శంకర్‌నాయక్, పోలే రాజు, బొజ్జయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

# వనపర్తి మున్సిపాలిటీలో 100% ఆస్థిపన్ను వసూలు చేయాలి

**మున్సిపాలిటీల పరిధిలో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా తగు ఏర్పాట్లు చేయాలి: జిల్లా అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్**



మున్సిపల్ అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్

**వనపర్తి ప్రతినిధి,జనవరి 19 ప్రభాతవార్త:** వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఆస్థిపన్ను 100% వసూలు చేయాలని మున్సిపల్ అధికారులకు జిల్లా అదనపు కలెక్టర్ ఆశీశ్ సగ్వాన్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీఓసీ జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఆస్థిపన్ను, రోడ్ల విస్తరణ, పారిశుద్యం, హరితహారం, నర్సరీల పెంపకం తదితర అంశాలపై ఆయన మున్సిపల్ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. వనపర్తి మున్సిపాలీటీ పరిధిలో పెండింగ్ లో ఉన్న పన్నులను సకాలంలో వసూలు చేయాలని ఆయన ఆదేశించారు. ఆస్థిపన్ను, ఇంటి పన్ను, నీటి పన్ను తదితర పన్నులను బిల్ కలెక్టర్ ద్వారా వెంటనే వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. పట్టణంలోని రోడ్ల విస్తరణ పనులలో జాప్యం లేకుండా పనులు పూర్తి చేయాలని ఆయన తెలిపారు. రోడ్ల విస్తరణలో భాగంగా ఏవైన సమస్యలు ఉన్నట్లైతే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. మున్సిపాలిటీలో ఆయా వార్డులలో పారిశుద్యం పనులను తనిఖీ చేయాలని తడి, పొడి చెత్తను సేకరించి సెగ్రిగేషన్ షెడ్ కు తరలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. రోడ్లు, మురుగు కాల్వల పనులను ఎప్పటికప్పుడు శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. హరితహారంలో భాగంగా లక్ష్మానికి అనుగుణంగా నర్సరీల్లో మొక్కలు పెంచాలని, వాటికి ప్రతి రోజు నీరందించేలా చూడాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులకు తగు సలహాలు, సూచనలు అందించారు. మున్సిపాలిటీల పరిధిలో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా తగు ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ విక్రం సింహారెడ్డి, మున్సిపల్ డీఈ, ఏఈఈ లు, పారిశుద్య తనిఖీ అధికారులు, అకౌంటెంట్, రెవెన్యూ అధికారి, మెప్మ డీసీఎం, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కంటి చూపును కల్పించడం ఒకవరం

● నేత్రదానానికి ముందుకు వచ్చిన జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత



కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభిస్తున్న జడ్పీ ఛైర్‌పర్సన్

**ఇటిక్యాల,జనవరి 19 ప్రభాతవార్త:** నేను చనిపోయిన రోజు నా కళ్లు బ్రతికే ఉన్నా కంటి చూపులేనివారు ప్రపంచంలోనే వెలుగులు చూసేలా ఉంటాయని వచ్చేనెల 17వతేదీన ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినం సందర్భంగా నేను చనిపోయిన తర్వాత నా కళ్లను నేత్ర దానంగా ఇచ్చేందుకు రిజిస్ట్రేషన్ చేసుకుంటానని అక్కడే తనతో పాటు స్వచ్ఛందంగా ఎవరైనా ముందుకు వచ్చి చనిపోయిన తర్వాత తమ కళ్లను నేత్రదానంగా ఇచ్చేందుకు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు ముందుకు రావాలని జడ్పీ ఛైర్మన్ సరిత కోరారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో గురువారం ఇటిక్యాల మండల కేంద్రంలో రెండవ విడత ఉచిత కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్థానిక జడ్పీటిసి హనుమంత్‌రెడ్డి, అలంపూర్ మార్కెట్ యార్డుమాజీ చైర్మన్ రామ్‌దేవ్‌రెడ్డి, ఎంపిటిసి వెంకటేశ్వరమ్మ, సర్పంచ్ సరోజమ్మ, ఎంపిడిఓ రాఘవ, ఎంపిఓ భాస్కర్ యాదవ్, డాక్టర్ల ఆధ్వర్యంలో జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య ఉచిత కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ ఏసన్న, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు, గ్రామ ఉపసర్పంచ్ గిడ్డారెడ్డి, పంచాయతీ కార్యద్శి దిలీప్‌కుమార్ రెడ్డిలు ప్రారంభించారు. ఈసందర్భంగా వల్లూరు గ్రామంలో కంటి చూపుతో ఇబ్బందులు పడుతున్న వ్యక్తికి కళ్లద్దాలను ఉపసర్పంచ్ గిడ్డారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా జడ్పీ ఛైర్మన్ ఇటిక్యాల గ్రామ కంటి వెలుగు కార్యక్రమంలో మాట్లాడుతూ పగలు రాత్రి తేడా లేకుండా మానవులు కష్టపడుతూ జీవనం సాగిస్తున్నారని ఇది దేవుడిచ్చిన వరమని గ్రామాలలో అంధత్వం ఉండి ఇబ్బందులు పడుతున్న వారిని మనం నిత్యం చూస్తున్నామని వారు పేదరికంతో కంటిచూపు కోసం కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లలేని వారికోసం ముఖ్యమంత్రి కెసిఆర్ ముందుకు వచ్చి అంధత్వం లేని రాష్ట్రంగా తయారు చేసేందుకు గాను రాష్ట్రంలో రెండవ విడత ఉచిత కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో జడ్పీటిసి హనుమంత్‌రెడ్డి, అలంపూర్ మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ రాందేవ్‌రెడ్డి, ఎంపిడిఓ రాఘవ, ఎంపిఓ భాస్కర్‌యాదవ్, స్థానిక ఎంపిటిసి వెంకటేశ్వరమ్మ, సర్పంచ్ సరోజమ్మ,డాక్టర్లు మారుతి నందన్, సందీప్‌నాయక్, నందిని,నవీన్, అప్తాలమిస్ట్ టెక్నిషియన్లు మంజుల, మహేష్, డాటా ఎంట్రీ ఆపరేటర్లు అశోక్,యమరాజు, పంచాయతీ కార్యదర్శి నాగరాజు,కంటి వెలుగు ఇంఛార్జి శ్రీనివాసులు, హెల్త్ సూపర్‌వైజర్లు వెంకటేష్, శేఖర్,చంద్రనాగమ్మ,వెంకటేశ్వర్లు, సుజాత,ఎఎన్ఎంలు భారతి,ఎలిజబెత్, లక్ష్మిదేవి, అంగన్‌వాడి టీచర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంధత్వ నివారణకు కంటి వెలుగు: జెడ్పీ చైర్ పర్సన్



కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్ పర్సన్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి19 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో ఎక్కడ నిర్లక్ష్యం చేయకుండా వైద్య శిబిరానికి వచ్చే వారికి మంచి సౌకర్యాలు కల్పించాలని జిల్లా పరిషత్ చైర్మన్ శాంతకుమారి సూచించారు. గురువారం ఉదయం నాగర్‌కర్నూల్ పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ భవనంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని జెడ్పీ చైర్మన్ శాంతకుమారి మున్సిపల్ చైర్మన్ కల్పన భాస్కర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ కంటి పరీక్షలకై వచ్చే వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు.ఎవ్వరికి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ప్రతి ఒక్కరికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.జెడ్పీ చైర్‌పర్సన్‌కు కంటి సమస్యలు ఉన్నాయనిసూచిస్తూ కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 50 బృందాలు 50 ప్రాంతాల్లో కంటి వెలుగు వైద్య శిబిరాలు ప్రారంభించినట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమైన వైద్య శిబిరాలు మొదటి రోజు4523 మందికి కంటి పరీక్షలు నిర్వహించారని పేర్కొన్నారు. 1225 మందికి కంటి అద్దాలకు గుర్తించి 1195మందికి అందించినట్లుతెలిపారు. మొదటి రోజు కంటి వెలుగు కార్యక్రమం సకాలంలో ఎలాంటి సమస్యలు లేకుండా విజయవంతమైనట్లు కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బాబురావు, రాష్ట్ర కంటి వెలుగు నోడల్ అధికారిణి ఎస్.సుజాత, కంటి వెలుగు ప్రోగ్రామ్ అధికారి ప్రదీప్ కుమార్, మున్సిపల్ కమీషనర్ జయంత్, మెప్మా మేనేజర్ రాజేష , కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.

# జంతువులు, వన్య ప్రాణుల పట్ల కరుణతో వ్యవహరించాలి

**-నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 19, ప్రభాతవార్త:** జంతువులు, వన్య ప్రాణుల పట్ల కరుణతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ సూచించారు. జనవరి 14 నుంచి 31వ తేదీ వరకు జరుగుతున్న జంతు సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా గురువారం మధ్యాహ్నం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జంతు సంక్షేమ సంస్థ చైర్మన్, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూజంతువులను హింసించడంవాటిని బహిరంగంగా బలిచేయడం, వన్యప్రాణులను వేటాడటం వంటివి నేరంగా పరిగణిస్తామని హెచ్చరించారు. జంతువులు, వన్యప్రాణుల పట్ల కరుణ చూపించాలని, ఎక్కడైనా దొరికిన అటవీ శాఖ వారికి అప్పగించడం, అడవిలో వదిలేయడం చేయాలని తెలిపారు. పెంపెడు జంతువులను ప్రేమించే విధంగా పిల్లలకు ఆసక్తి కలుగడానికి పాఠశాలల్లో వ్యాసరచన పోటీలు నిర్వహించాలిన డీఈఓను ఆదేశించారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ రామేశ్వర్‌రావు,జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి జీ.వి. రమేష్, ఆర్‌టీఓ ఎర్రి స్వామి, మున్సిపల్ కమీషనర్ జయంత్ కుమార్, నాగర్‌కర్నూల్ జంతు సంక్షేమ శాఖ సంస్థ ఉపాధ్యక్షులు భూపాల్‌రెడ్డి, మెంబర్లు రోహిత్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, మార్కెటింగ్ అధికారిణి బాలమణి, డీఈఓ గోవిందరాజులు ఉన్నారు.

# కంటి వెలుగును సద్వినియోం చేసుకోవాలి



**లింగాల,జనవరి 19 ప్రభాతవార్త :** కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పంచాయతీశాఖ అధికారి కృష్ణ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన కంటి వెలుగుకు సంబంధించిన కర౯త్రాలు, మందుల పంపిణీ, మిషన్ పనితీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్స రాలుపైబడిన ప్రతిఒక్కరు కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఉదయం 9 గం.ల నుండి సాయంత్రం 4గం.లవరకు శిబిరం కొనసాగుతుందన్నారు. శిబిరాల విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలని ప్రజాప్రతినిదులను కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ కోనేటి తిరుపతయ్య, ఎంపిడిఓ గీతాంజలి,వైద్యాధికారిబిక్కునాయక్,ఎంపిఓ కర్ణ,సత్యం, శ్రీనివాసులు,హెల్త్ సూపర్‌వైజర్ వెంకటమ్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అంధత్వ నివారణకు కంటి వెలుగు



**కల్వకుర్తి, జనవరి 19, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంతో అంధత్వాన్ని నివారించవచ్చునని నాగర్‌కర్నూల్ జిల్లా జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్ పేర్కొన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి కంటి వెలుగు కార్యక్రమాన్ని మండలంలో విజయవంతం చేయాలని ఆయన సూచించారు. చారకొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ నిర్మల విజయేందర్‌గౌడ్, పీఏసీఎస్ గుర్వయ్యగౌడ్, రైతు బంధు అధ్యక్షులు యాదయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటయ్యయాదవ్‌లతో కలిసి జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో అంధత్వానికి గురైన అన్ని ప్రాంతాల ప్రజలు ఈ వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రజలకు ప్రణాళికను స్పష్టంగాతెలిపే విధంగా చూడాలని ఆయన అన్నారు. పంచాయతీ రాజ్, ఆరోగ్య శాఖ,రెవెన్యూ శాఖసమన్వయంతో పాటు ప్రజా ప్రతినిధులను కలుపుకొని కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన సూచించారు. మండలనాయకులు తదితరులు ఉన్నారు.

## పోలీస్ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు పోరాడుతూనే ఉంటాం..

**కల్వకుర్తి, జనవరి 19, ప్రభాతవార్త:** పోలీస్ నియమకాల్లో చోటు చేసుకున్న అవకతవకలపై చలో కలెక్టరేట్ ముట్టడికి రాష్ట్ర యూత్ అధ్యక్షులు శివసేనారెడ్డి పిలుపుమేరకు గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్ ముట్టడికి వెళ్తున్న కల్వకుర్తి యూత్ కాంగ్రెస్ నాయకులను ముందస్తుగా పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైకోర్టు తీర్పు ప్రకారం మల్టిపుల్ ప్రశ్నలకు అదనంగా 7 మార్కులు కలిపి మెయిన్స్‌కు అనుమతించాలని, రన్నింగ్ క్వాలీపై అయి లాంగ్ జంప్‌లో క్వాలీపై కానీ వారిని మెయిన్స్ కుఅనుమతించాలనిడిమాండ్ చేశారు.పోలీస్ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పోరాడుతామన్నారు. అరెస్ట్ అయినవారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్‌కుమార్‌రెడ్డి, యూత్‌కాంగ్రెస్ సభ్యులు అనిల్‌గౌడ్, బీస బాలరాజు, జంగయ్యగౌడ్, సుదర్శన్, శ్రీహరి తదితరులు ఉన్నారు.

## కపిలవాయి నారాయణచారి కుటుంబాన్ని పరామర్శించిన మున్సిపల్ చైర్మన్

**కల్వకుర్తి, జనవరి 19, ప్రభాతవార్త:** ఇటీవల మృతి చెందిన కపిలవాయి నారాయణచారి కుటుంబాన్ని గురువారం మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పరామర్శించారు. ఎడ్మ కిష్టారెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ ద్వారా రూ.10వేల ఆర్థిక సహాయం అందజేసి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలుబడుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ షాహేద్, మాజీ చైర్మన్ శ్రీశైలం, నాయకులు సాధిక్, అలీ, ఖలీల్ తదితరులు ఉన్నారు.

## కంటి వెలుగు పేదింటి వెలుగు

**-అంధత్వ నివారణకు కంటి వెలుగు: ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి**



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 19, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అంధత్వ నివారణకు కంటి వెలుగు కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించారని ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. కంటి చూపును నిర్లక్ష్యం చేస్తున్న వారికి చైతన్యపర్చాలని సీఎం కేసీఆర్ ఆలోచన నుంచి పుట్టిందే కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన పేర్కొన్నారు. తిమ్మాజిపేట మండలంలోని తిమ్మాజిపేట, ఆవంచ, పోతారెడ్డిపల్లి గ్రామాల్లో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘు నందన్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రుల మన్ననలు పొందిన కార్యక్రమం కంటి వెలుగు అని, కంటి వెలుగు తరహా పథకం తెలంగాణలో మినహా ప్రపంచంలో ఎక్కడ లేదని ఆయన సూచించారు. మానవ శరీరంలో అన్నింటి కంటే ప్రధానమని తెలిసి కూడా కంటి చూపు పట్ల నిర్లక్ష్యం వహిస్తూ శాశ్వతంగా చూపు కోల్పోతున్న లక్షలాది మందిని చైతన్యపరిచి ఆదుకోవాలనే సీఎం కేసీఆర్ ఆలోచనల నుంచి పుట్టిందే కంటి వెలుగు కార్యక్రమం అని ఆయన కొనియాడారు. అనంతరం కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు ఉన్నారు.